# శ్రీ గురువుగారి సందేశం

శ్రీ గురుభ్యోనమః
జిజ్ఞాసువులందరికి శుభాభినందనలు

ప్రవచనాలు వినేవాళ్ళు, విషయం తెలుసుకునే వాళ్ళు, స్ఫూర్తి పొందేవాళ్ళు చాలామంది ఉంటారు. కానీ వాటిని ఒక విజ్ఞానంగా (knowledge) గుర్తించి, ఒక క్రమ పద్ధతిలో అధ్యయనం చేయడం అభినందించదగ్గ విషయం. ఈ అంశంలో మీరు చేస్తున్న కృషి నాకు ఆనందంగా ఉంది.

1. 'విష్ణువిద్య' ఇప్పుడు అధ్యయనం చేయడం బాగుంది. ముందుగా ఉపోద్ఘాతాన్ని పరిశీలించండి. విష్ణు సహస్ర నామాల ప్రయోజనం, పరమార్థం గ్రహించండి. ఆ తరువాత రోజుకి కొన్ని నామాలు (కనీసం 4) అధ్యయనం చేయండి

2. ప్రతిరోజూ కొంత నిర్ణీత సమయం (కనీసం 1/2 గంట) తప్పని సరిగా వినండి. నోట్స్ రాసుకోండి. మీకు అర్థం అయినది వ్రాస్తే చాలు.

3. ఇతర రెఫరెన్సెస్ అక్కరలేదు.

4. ప్రశ్న-సమాధానాలు ( quiz వలే) తయారు చేసుకొని, చర్చించుకుంటే బాగా అవగాహన, జ్ఞాపకం ఉంటాయి.

5. ఈ బృందంలో ఎక్కువమంది చేరాలి అనుకోవద్దు. ఈ పద్ధతికి అనుగుణంగా ఉండగలిగేవాళ్ళు, 'నిబద్ధత' (commitment), సౌకర్యంగా భావించేవాళ్లు కొద్దిమంది ఉన్నా చాలు

6. చదివేవాటిలో లేదా - 'విన్న' వాటిలో  a) స్ఫూర్తిదాయకం అనిపించేవి  b) సమకాలీనానికి సమాధానాలుగా సరిపోయాయి అనిపించేవి c) లేకున్నా, రెఫరెన్సెలుగా చెప్పిన వాటిలో ముఖ్యమైనవి ఒక నోట్స్ లా తయారు చేసుకోవచ్చు.

7. Information, Inspiration, Initiation - ఈ మూడు 'I'  లను సేకరించండి

Initiation అంటే చెప్పిన (చదివిన) వాటిలో నిత్యానుష్ఠానానికి పనికి వచ్చినవి ఏమైనా సేకరించవచ్చు
8. ఇప్పటివరకు చేసిన అంశాలు ఏమిటి ? మీరు అర్థం చేసుకున్న అంశాలు ఏమిటి ? సేకరించినవి ? ఇవన్నీ website లో ఉంచండి

విష్ణువిద్య పూర్తి చేసాక జనవరి నుండి ప్రారంభించవలసినది చెప్తాను.
'ఎక్కువమంది' కంటే like-minded గా, committed  గా study చేసేవాళ్ళు కొద్దిమంది అయినా చాలు. కానీ నియమ నిబంధనలకు లోబడి సామరస్యంగా చేసే  అధ్యయనం మంచి ఫలితాన్ని ఇస్తుందని గుర్తు పెట్టుకోండి.

మీ అధ్యయనం నిర్విఘ్నంగా సాఫల్యంగా జరుగుగాక

ఆశీస్సులతో
సామవేదం షణ్ముఖశర్మ/ 30/09/2016
రాజమండ్రి